ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

# డా॥ వేటూరి సుందరరామమూర్తి గారి పాటలు – పరిశీలన

**పోలుమాటి నాగేశ్వరరావు**

తెలుగు అధ్యాపకులు

Article Received: 25/06/2025Article Accepted: 28/07/2025 Published Online: 31/07/2025

DOI:10.53414/Sahithyatharangini.2025.2330

**పరిచయము:** డా. వేటూరి సుందరరామమూర్తి గారు కృష్ణా జిల్లాలోని పెదకళ్లేపల్లి గ్రామంలో 1936 జనవరి, 29వ, తేదీనజన్మించారు. ఈయన తల్లిదండ్రులు, శ్రీమతి కమలాంబా శ్రీ చంద్రశేఖరులు." పెదకళ్ళేపల్లి" గ్రామం అంటే వేటూరి సుందర రామమూర్తి గారికి చాలా ఇష్టం. వేటూరి సుందరరాతుమూర్తి గారి పెదతండ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రి గారు. "ఆయన గొప్ప పండితుడు- సాహి తీ పూజారి ఆయనలో నాకు కనిపించేవాడు" అంటారు వేటూరి సుందరరామమూర్తి గారు. వేటూరి సుందరరామమూర్తి గారిని "వేటూరి " అని పిలుస్తారు. వేటూరి వారు కళాశాలలో చదువుకున్నప్పుడు ఆయన గురువులు విశ్వనాధ్ సత్య నారాయణ గారు. విశ్వనాధ వారి ప్రభావం వేటూరి వారిపై ఉండని చెప్పవచ్చు. డాక్టర్ వేటూరి వారు గొప్పకవి, జర్నలిస్టు మరియు ప్రఖ్యాతి గాంచిన సినిపాటల రచయిత.

**ముఖ్యాంశాలు:-** విశ్వనాధ వారి ప్రభావం, సినీరంగ ప్రవేశం, వేటూరి పాటల వెనుక, ప్రకృతి కవిత్వం, మనిషి కర్తవ్యం, ఎలా జీవించాలి. ఆకాశమే హద్దుగా జీవించడం.

**విశ్వనాథవారి ప్రభావం:** వేటూరి వారు కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గారి గూర్చి చెబుతూ... ఆయన రచించిన "ఋతుసంహారం" అంటే నాకు బాగా ఇష్టం అంటారు వేటూరి. ఇంకా ఆయాన వ్రాసిన " కిన్నెరసానిపాటలు" ఆంధ్రప్ర శస్తి' వంటివి నన్ను బాగా ఉత్తేజితం చేసాయి అంటారు వేటూరి వారు.

**సినీరంగ ప్రవేశం:** తెలుగు సినిమా పాటల రచయితగా ప్రఖ్యాతి పొందిన ప్రముఖ కవి కీ.శే. డా॥ వేటూరి సుందరరామమూర్తి గారు. ఈయన "ఓసీతకథ" చిత్రంతో 1974 లో పాటల రచన ప్రారంభించిన ఆయన కలము, ఆయన తుది శ్వాస విడిచే వరకు ఆగలేదు.

"తెలుగు పాట గురించి ఆయన మాట్లాడుతూ... తెలుగు పాట తెలుగలి తనాన్ని గుర్తు చేసేదిగా ఉండాలి. పాట రాసినవారికి, పాడిన వారికి విన్నవారికి ఆత్మ సంతృప్తి కలిగించేలా ఉండాలి. మంచిపాట వింటే

మనశ్శాంతి కలగాలి. అది వినకుండా ఉండలేని పరిస్థితి రావాలి, రోగాలు నయం కావాలి. కానీ ఇవాళ నిజమైన తెలుగు పాట గ్రామాల్లోనే సజీవంగా ఉంది" అని అంటారు వేటూరి. 'రాగాలు కొన్ని రోగాలను పోగొడతాయి' అంటారు. అది నిజమే. మంచి భావము కలిగిన పాట, మంచి సంగీతంతో కూడిన పాట వింటే మనసు ఆనందంలో తేలియాడినట్లు ఉంటుంది. అటు వంటి పాటలు రచించడంలో అందవేసిన చేయి మన వేటూరి గారు. ఆయన రచించిన పాటలు అన్నీ మధురమైనవీ.. ఈయన రచనల్లో భక్తి, యుక్తి, ముక్తి అన్ని ఉంటాయి. నవరసాలకు సంబంధించిన పాటలు సినిమా కథను ఆధారంగా చేసుకుని అద్భుతంగా రచించారు..

వేటూరి పాటల వెనుక... ఈ వాన పాటలు వెనుక అజ్ఞతమైన భావాలు దాగి ఉంటాయి. 1975-76 సంవత్సరంలో వచ్చిన" అడవి రాముడు" చిత్రంలోని పాటలు జనాన్ని బాగా ఆకట్టుకున్నాయి. ఉదాహరణకు,

“ఆ: ఆరేసుకోబోయి పారేసుకున్నాను - అరె అరె అరె అరె
కోకెత్తు కెళ్ళింది కొండగాలి నువ్వు కొంటె చూపు చూస్తేనే- చలి చలి చలిచలి చలిచలి.
అ: పారేసుకోవాల నారేసుకున్నావు - అరె అరె అరె అరె
నీ ఎత్తు తెలిపింది కొండ గాలీ నాకు
ఉడుకెత్తి పోతుంది హరి హరి, హరి హరి,
అంటూ సాగిన ఈ పాట కోటి రూపాయల పాటగా” ఆ రోజుల్లో ప్రాచుర్యం పొందింది. ఈ పాటకు సంగీతం సమకూర్చినవారు. కె. వి. మహదేవన్ గారు. పాడినవారు S.P బాలు గారు మరియు దూరే రాణ సుశీలగారు. ఈ పాట ఎప్పుడు విన్నా ఇంకా వినాలి అనిపిస్తుంది. అంత ఉత్సాహాన్నిచ్చే పాట ఈపాట .

**ప్రకృతి క విత్వం:** అడవి రాముడు సినిమాలో ఆయన రచించిన మరొక్క

“అ : "కుకు... కుకు... కుకు... కుకు... కోకిలమ్మ పెళ్ళికి కోనంతా పందిరి
చిగురాకులు తోరణాలు చిరుగాలి సన్నాయి.
ఆ: దుడుం... డుడు... డుడుం... డుడు... వసంతుడే పెళ్ళికొడుకు వనమంతా సందడీ
పూలన్నీ తలంబ్రాలు పున్నమే తొలిరేయి.... ".

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

అంటూ... సాగిన ఈ పాట పల్లవిలో 'కోకిల' పలుకులు ముందుగా, తరువాత వాద్యశబ్దం వినిపిస్తాయి. కోకిలమ్మ అనగా నాయిక. వసంతుడు అనగా నాయకుడుఅని అర్థం . కోన' అనగా అడవి అని అర్థం. కోకిలమ్మ పెళ్ళి చేసుకుంటుంటే అడవి అంతా పందిరి దీని, చిగురు ఆక్కలు తోరణాలుగా, చిరుగాలి సన్నాయిగా వర్ణించారు వేటూరి గారు . ఈ పాటను బట్టి ఈయన ప్రకృతి ప్రియులు అని మనకు తెలుస్తుంది .

**మనిషి కర్తవ్యం** :- "అడవి రాముడు' చిత్రంలోని మరొక అద్భుతమైన పాట వేటూరి గారు రచించారు. అది...
"మనిషై పుట్టిన వాడు... కారాదు మట్టిబొమ్మ
పట్టుదల ఉంటే కాగలడు... మరోబ్రహ్మ...
కృషి వుంటే... మనుషులు ఋషులౌతారు... మహాపురుషులౌతారు.
తరతరాలకి తరగని వెలుతారు ఇలవెలుపుతాతారు!"

అంటూ... సాగిన ఈ పాటను పాడిన వారు S.P.బాలు గారు మరియు బృందం. ఈ పాటలో యువత(మనిషికి) మేల్కొలుపు ఉంటుంది. ప్రతి వ్యక్తికి బాధ్యత గుర్తు చేసినట్లుంటుంది. మనం మనుషులుగా ఈ పుట్టినందుకు ఎంతో కొంత దేశానికో, సమాజానికో, సంఘానికో,కుటుంబా నికో ఎవరో ఒకరికి మేలు జరగాలి. అలుకాకుండా మట్టిబొమ్మిలా, విగ్రహంలా ఉంటే ఉపయోగం లేదని చెప్పే ఉద్దేశ్యం ఈ పాటది. అనగా మనిషి నిరంతరం ఏదోఒక మంచిపని చేస్తూనే ఉండాలి. కృషితో నాస్తి దుర్భిక్షం" అంటారు. మహాత్మాగాంధీజీ, నెహ్రూ, కందుకూరి, గురజాడ, డా. బి. ఆర్. అంబేద్కర్, డా. సర్వేపల్లి రాధాకృష్ణ మొదలైన వారంతా మహాపురుషస్థులుగా తర్తింపబడ్డారంట దానికి కారణం వారి కృషి ఫలితం.

"అడుగో అతడే వాల్మీకి - బ్రతుకు వేట
అతనికి అతి భయంకరుడు యదుకికరుడు
అడవి జంతువుల పాలికి అడుగో అతడే వాల్మీకి..."

ఈ పాటలో... అడవి బిడ్డలైన గిరిజనులను ప్రగతిబాట దిశగా ఎదగమని ఉద్బోధ చేసేపాట. వాల్మీకి గాధనా, ఏకలవ్యుని కథను, శబరి కథను ఎంచుకున్నారు. రామాయణం అవాతారించిన విధం ఈ పాటలో వివరించారు వేటూరి గారు.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

ఆకాశమే హద్దుగా జీవించాలి అంటారు వేటూరి!- ఈ ప్రపంచం మాయి = బజార్. ప్రపంచంతో పాట మనం కూడా ఎంతో వేగంగా ముందుకు వెళ్ళటానికి ప్రయత్నించాలి. లేకపోతే " ఎక్కడి గొంగడి అక్కడే "అన్ తీరులో జీవిం చవలసి వస్తుంది. ఈ సత్యాన్ని ముందు తెలుసుకో అని చెప్పేపాట.

"ఆకాశమే హద్దురా...
అవకాశం వదలొద్దురా..." అంటారు వేటూరి.

"నుదుటి రాత నువ్వు మార్చి రాయరా
నూరేళ్ళ అనుభవాలు నీవిరా అనుకున్నది పొందడమే నీతిరా
మనకున్నది పంచడమే ఖ్యాతిరా
మనిషి జన్మ మరువలేని ఛాన్సురా
ఈ రేసులో జాక్పాట్ కొట్టావిరా ! "

జీవితంలో బాగా ఎదగాలి అంటా మరియు నీవు అనుకున్నది సాధించాలి అంటే ఎక్కువ శ్రమించాలి. అలా శ్రమించి నీ నుదుటి రాతను నువ్వేమార్చు కోవాలి. అనుకున్నది నీతిగా పొందాలి అంటారూ డా|| వేటూరి గారు .

ఈ పాట "సొమ్మొకడిది సోకొకడిది" చిత్రంలోనిది. ఈ పాటకు సంగీతం సమకూర్చిన వారు రాజన్ నాగేంద్రలు. 200 నాదారిలే ఫాస్ట్ బీట్ ట్యూన్ ఇది. గానం చేసిన వారు S.P. బాలసుబ్రహ్మణ్యం గారు. ఈ పాట ఇప్పటికీ సాహిత్య స్పష్టత కోల్పోకపోవడం గమనార్హం. జీవితంలో ఎలా ఉండాలి, ఎంత ధైర్యంగా ఉండాలి, జీవితాన్ని ఎలా మలచుకోవాలి, సమస్య ల్ని ఎలా ఎదుర్కోవాలి మొదలైన విషయాలు ఈ పాటలో సుస్పష్టం చేశారు. వేటూరిగారు.

"సాలీ" సాగర సంగమం" సినిమాలో గోపాలుని గూర్చి వర్ణిస్తూ.... వేటూరి వారు వ్రాసిన పాట, ఈ మన్ను తిన్న చిన్నవాడే' నిన్ను కన్న వన్నెకాడే కన్నతోడులేనివాడే కన్నె తోడు ఉన్నవాడే మోహనాల వేణువూదే మోహనాంగుడితడేతోసే ఆ... చీరలన్ని దోచి - దేహచింతలన్ని తీర్చినాడే పోతన్న కైతలన్ని పోతపోసుకున్నాడే మా మువ్వగోపాలుడే ముద్దుగోవిందుడే."

ఈ పాటలో కృష్ణుడిని గూర్చి వర్ణిస్తూ బాల్యంలో... శ్రీకృష్ణుడు మన్ను అనగా మట్టితిన్న సన్నివేశాన్ని వివరించారు. కన్నతోడు, కన్నెతోడు పదాలను దగ్గరగా చేర్చి వర్ణించారు. గోపికలు జలకాలాడుతుంటే, వారి చీరలన్నీ దాచి ఆటపట్టించిన చిత్తు ద్భుతం. పోతన గారి భాగవతములోని ఘుట్ట ము ఈ పాటకు ప్రాణం పోసిందని చెప్పవచ్చు.

ఇవే కాంకుండా ఆయన కలం నుంచి వ్రాయబడిన పాటలు అనేకము కలవు, ఉదాహరణకు వాటిలో కొన్ని...

'చినుకులా రాలి నదులుగా సాగి వరదలైపోయి' నాలు గు స్తంభాలాట (చిత్రం)

"నీకోసం యవ్వన మంతా దాచాను మల్లెలలో మూడుముళ్ళు (V)

" నీ తొలి చొపులోనే ప్రేమకు పెళ్ళికి వంతెన వేసిన

శుభలేఖల్ చూసుకోనా...?

**జస్టిస్ చౌదరి (3)**

ఆకుచాటు పిందెతడిసె - కోకమాట పిల్ల తడిసె' వేటగాడు (చిత్రం) "

అబ్బనీ తీయనీ దెబ్బ ఎంత కమ్మగా ఉందిరోయబ్బా. 1→ జగదేకవీరుడు- అతిలోకసుందరి(1

ఎన్నెన్నో అందాలు ఏవేవో రాగాలు'

' ఆమని పాడవే హాయిగా - మూగవైపోకు యీవేళ, గీతాంజలి (")

ఈ మా ఊరి దేవుడు అందాల రాముడు' → అల్లుడా మజాకా (1)

గగన వీధుల్లో గాలిమేడల్లో సందెపొద్దుతారకలు దేశోద్ధారకుడు (.)

ఇవి కొన్ని మాత్రమే.ఇలా ఎన్నో గొప్ప పాటలు రాసి ప్రేక్షకాల హృదయాలు చిరస్థాయిగా నిలిచారు. ఈయన నంది పురస్కారాలు మరియు జాతీయ పురస్కారం" రాత్రి పోయెపువ్వా నీకు రాగాలెందుకే "అనే పాటకు ఇచ్చారు.

**ముగింపు:** డా|| వేటూరి సుందర రామమూర్తి గారు అనేక సినీగీతాలు రాసి ప్రేక్షకులను ఆనందడోలికల్లో ముంచి తాల్చారు. ఈయన 'బద్రీనాథ్' చిత్రంలో రచించిన పాట ఆయన చివరి పాటగా చెప్పవచ్చు. 2010 మే, 22 న, ఆయన కీర్తిశేషులయ్యారు. ఏకవి అయినా కోరుకునేది ఏముంటుంది? తాను చేసిన కృషి ఏదైనా చిరకాలం మిగిలిపోవాలని, గుర్తుపెట్టుకోవలు గలదిగా ఉండాలనీ అనుకుంటారు. శిల్పి, చిత్రకారుడా,

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

గాయకుడు... అందరికీ ఉండే కోరిక అది. సహజంగా నాకూ ఆదే కోరిక ఉంటుంది అని వినయంగా చెప్పారు డా॥ వేటూరి సుందరరామమూర్తి గారు. ఆయన మరగించినా, ఆయునరచిం చిన పాటల్లోనే ఆయన జీవించి ఉంటారు అని చెప్పవచ్చు.

**ఆధార గ్రంధాలు:**

1 . డా|| వేటూరి సుందరరామమూర్తి సుమధుర గీతాలు వేమూరి సుబ్రహ్మరాజ్యం గారు,

2. వేటూరి మాటలు - వేటూరి పాటలు → డా॥ జయంతి చక్రవర్తి గారు (సంకలనం)

3. ఝుమ్మంది నాదం రాంభట్ల నృసింహాశర్మ గారు,